ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం11 నవంబర్ 2024

# పేద ప్రజల ఇండ్లు కూలగొడతాము అంటే మేము ఒప్పుకోము

## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

## బిఆర్ఎస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుంది..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మూసినది ప్రక్షాళనలో భాగంగా తన ఇంటి మీద అధికారులు మార్కు వేసిన నేపథ్యంలో తన ఇల్లు కూలగొడతారనే భయంతో,దిగులుతో చైతన్యపురి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీ నందు దాదాపు తన తాత,ముత్తాతల తరం నుంచి ఉన్న పట్టా స్థలంలో దాదాపు 53 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న యాదిరెడ్డి కి బ్రెయిన్ స్టోక్ రావడం జరిగింది.వారు హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటికి రావడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారి యొక్క నివాసానికి వెళ్లి వారిని అలాగే వారి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని,అట్టి పేరుతో వారికి ఎటువంటి న్యాయం చేయకుండా పేద ప్రజల ఇండ్లు కులగొడతాము అని అంటే మేము ఒప్పుకొము అని తెలిపారు.ఎన్నో సంవత్సరాల తాతల నుంచి సంపాదించిన ఆస్తిని నేడు కబ్జా చేశరని,కబ్జాదారులు అని చిత్రీకరించడం ఎంత వరకు న్యాయం అని అన్నారు.అన్ని రెవెన్యూ రికార్డ్ నందు పట్టా స్థలంగా ఉందని తెలిపారు.ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీకు మేము మా యొక్క భారాస పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,చైతన్యపురి డివిజన్ భారస నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ప్రవీణ్ చారి,అంజయ్య,నిరంజన్,రామ్ నర్సయ్య,జంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోదీని విమర్శించే హక్కు ముఖ్యమంత్రి కి లేదు..

## - కేసిఆర్ పిట్టల దొరైతే రేవంత్ బుడ్డరఖాన్.. -బీజేపీ నాయకురాలు ఎం.రాజేశ్వరి..



ప్రజావినికిడి,(మెట్టుగూడ):
భారత ప్రధానమంత్రి ప్రపంచంలోనే అత్యధిక బలమైన నాయకులు అని మోదీ ఏది చెప్తే అది చేస్తారని ప్రపంచంలోనే 2014 నుండి 2024 వరకు అగ్రరాజ్యమైన అమెరికాకు అధ్యక్షులు అయిన ఒబామా, జోబైడెన్,ట్రంపులు ప్రశంసలు కురిపిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మోడీ తెలంగాణ విషయంలో అబద్ధాలు మానుకోవాలని నేను నిజాలు చెప్పేందుకే మహారాష్ట్ర వచ్చానని చేసిన వ్యాఖ్యలు ఏనుగు పోతుంటే కుక్కలు మొరిగినట్లుందని బిజెపి రజక సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లేశ్వరపు రాజేశ్వరి ఏద్దేవాచేశారు.ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ, తెలంగాణలో అమలవుతున్న ఆర్ గ్యారంటీలపై చెప్పదానికే మహారాష్ట్ర వచ్చారన్న ముఖ్యమంత్రి గత రెండు రోజుల క్రితం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్ణాటకలో ఐదు గ్యారంటీల పేరుతో కర్ణాటకలో తెలంగాణలో ఆరు గ్యారెంటీల పేరుతో మహారాష్ట్రలో ఏడు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందని కానీ బడ్జెట్ లేకుండా ఇవన్నీ అమలు చేయడం సాధ్యం కాదని అందుకే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకం ఎత్తివేసే ఆలోచనలో ఉందని ఇలాంటి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మరని వ్యాఖ్యానించినప్పుడు ముఖ్యమంత్రి ఎందుకు స్పందించలేదని అన్నారు.తెలంగాణలో ఆరు గ్యారంటీలలో ఒక్క మహిళకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏది అమలు కావడం లేదని రెండు లక్షల రుణమాఫీపై మంత్రుల మధ్య ముఖ్యమంత్రి మధ్య సమన్వయం లేకపోవడంతో తలో మాటా మాట్లాడుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ఖరీఫ్ పంట కాలం పూర్తయినా ఎకరాకు పదిహేను వేలు రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని కౌలు రైతుల ప్రస్తావన ఎందుకు లేదని ఉపాధి కూలీలకు సంవత్సరానికి పన్నెండు వేల చొప్పున ఎందుకు ఇవ్వలేదని పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు తులం బంగారం ఎందుకు ఇవ్వలేదని నాలుగు వేల పింఛను ఎందుకు ఇవ్వలేదని మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు బ్యాంకులో ఎందుకు వేయడం లేదని దళితులకు అంబేద్కర్ అభయహస్తం కింద పన్నెండు లక్షలు ఎందుకు ఇవ్వడం లేదని ఇంటర్మీడియట్ పై స్థాయి చదువుకునే విద్యార్థులకు స్కూటీ ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముందుగా తొలి సంతకం ధరణి పోర్టల్ పైనే అని దాని ద్వారా రైతుల ఇబ్బందులు డిసెంబర్ 9 2023 తర్వాత తొలగిపోతాయని మాటలు చెప్పి తర్వాత 100 రోజులు అంటూ 336 రోజులు గడిచిన ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఇన్ని అబద్ధాలు ప్రచారం చేసి అధికారం కోసం అడ్డదారులు తొక్కిన ముఖ్యమంత్రికి మోడీజీని విమర్శించి నైతిక హక్కు లేదని మోడీని విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్ము వేయడం లాంటిదేనని అన్నారు. మోదీ నల్ల చట్టాలు అమలులోకి తెచ్చి అంబానీ ఆదానీలకు మేలు చేశారన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక దావోస్ పర్యటనలో అంబానీ ఆదానీలను ఎందుకు కలిశారో సమాధానం చెప్పారని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ ఒక్కతాను ముక్కలేనని బిఆరెస్ ప్రభుత్వం లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల అవినీతి పాల్పడి దోచుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూసినది సుందరీకరణ పేరుతో లక్షా యాభై వేల కోట్లతో తెలంగాణ ప్రజల సొమ్ము దోచుకుని దాచుకోవడానికి ముందుకు వెళుతుందని అన్నారు. రైతు రుణమాఫీ కోసం 36 వేల కోట్లు రిలీజ్ చేసామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు 17,869 కోట్లు ఇచ్చామని చెప్పడం వడ్లకు 500 బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతన్నారని ఇవన్నీ చూస్తే ఎవరు అబద్ధాలు ఆడుతున్నారో ఎవరు అబద్ధాలు ఆడడం మానుకోవాలో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాధవి సుజాత యమునా కవిత,రాదా,శారద, ఈశ్వరిమొదలైన వారు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన మహోత్సవం..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం, షాపూర్ నగర్ డివిజన్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం వారు గాజులరామారం వీనస్ ఎన్క్లేవ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వన సమారాధన మహోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరికీ కలగాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాసా శ్రీనివాస్ గుప్తా, సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తా,బచ్చు వంశీ గుప్తా వైస్ ప్రెసిడెంట్,శేఖర్ గుప్తా వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీష్ గుప్తా,జనరల్ సెక్రెటరీ ఉప్పలయ్య ప్రెసిడెంట్ ఉప్పల నాగరాజు గుప్తా, సెక్రెటరీ ప్రసాద్ గుప్తా ట్రెజరర్ వీవీఎస్ మూర్తి చంద్రశేఖర్ గుప్తా, వేణుగోపాల గుప్తా, ప్రభాకర్ గుప్తా, రాధాకృష్ణ,హర్షణ గుప్తా,హర్షణ్ గుప్తా, సంతోష్ గుప్తా, తదితరులు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు పలు ఆహ్వానాలు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు నీ మర్యాదపూర్వకంగా కలిసి వివాహ వేడుకలకు పలు శుభకార్యాలకు హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# ఆహ్లాద వాతావరణంలో ఘనంగా కమ్మ వారి వన భోజన మహోత్సవం..

## ముఖ్య అతిథిలుగా పాల్గొన్న తెలంగాణ పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ,ప్రాస మణి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ కమ్మ సేవా సమితి డివిజన్ కమిటీ ఆద్వర్యంలో ఎంపీ శేషయ్య నగర్ లో కమ్మ వారి కార్తీక మాస వన భోజన మహోత్సవం ఆటా పాటలు నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసరి చెట్టు దగ్గర కార్తీక దీపాలు వెలిగించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఆటా పాటలు మొదలు పెట్టి కుట్టుంబ సభ్యులతో సరదాగా ఆహ్లాద వాతావరణంలో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోలాటం, భరతనాట్యం సినిమా పాటలతో ఊరూతా లుగించారు. కార్యక్రమంలో ప్రాస మణి ప్రసంగం హైలేట్ గా నిలిచింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఏసీ చైర్మన్ అరేక పూడి గాంధీ మాట్లాడుతూ,కమ్మ వారి సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్న షాద్ నగర్ సంఘాన్ని అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని దుష్ట శక్తులు కమ్మ వారి పై విషం చిమ్ముతూ కమ్మ వారి నీ ద్రోహులుగా,కబ్జా దారులుగా చూపుతూ సునకానందం పొందుతున్నారు.వీరి పట్ల అందరం ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు.త్వరలో రెండు వందల కోట్ల రూపాయలతో హైదరాబాద్ లో కమ్మ భవన్ నిర్మాణం చేయబోతున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా బాలానగర్ కు చెందిన గిరిజన బిడ్డ పాట్లావత్ రఘు ఎంబీబీఎస్ చదువు కోసం మహిళా సంఘం సభ్యులు 25000/- రూపాయలు గాంధీ ద్వారా అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం నుండి రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి జీవన్, అడుసుమల్లి వేంకటేశ్వర రావు , శంతినగర్ పూర్ణచందర్ రావు, ప్రాస మణి, కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకటరావు, కార్యదర్శి పినపాక ప్రభాకర్, సలహాదారులు గుదే వసంతరావు, బండారుపల్లి నాగేశ్వర్రావు, నాయకులు జొన్నలగడ్డ శ్రీను, యర్రాయ్య, రామసుబ్బరావు, హరికృష్ణ,శ్రీను, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం దర్శించుకున్న. కార్పొరేట్ రావుల శేషగిరి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్ ):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం దర్శించుకున్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు.ఈ కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్సింగ్ మేనల్లుడి పర్యటనను విజయవంతం చెయ్యండి...

## సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఈ నెల 26,27 తేదీలలో భగత్ సింగ్ మేనల్లుడు ప్రముఖ మార్క్సిస్ట్ ప్రొఫెసర్ జగమోహన్ సింగ్ సిపిఐ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనటానికి హైదరాబాద్ వస్తున్నారని కావున ప్రజలందరూ విజయవంతం చెయ్యాలని కోరుతు ఆదివారం హిమాయత్నగర్ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి తో కలిసి పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 80 యేండ్ల వయస్సులో కూడా భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ నేడు దేశంలో భగత్ సింగ్ ఆశయాలను ప్రజలకు తెలియచేయడానికి అనేక రాష్ట్రాలో సభలకు హాజరై భగత్ సింగ్ ఆశయాలను,అయిన కలలు కన్న దోపిడీ లేని సమసమాజ స్థాపన, మనిషిని మనిషిగా చూసే సమాజం కోసం ఎలా కలలుకన్నాడు,ప్రకటించిన మార్గాలు, 24 యేండ్ల వయసులోనే ఎలా దేశం కోసం ప్రాణాన్ని ఇవ్వడం కోసం సిద్ధమయ్యాడు,యువకులకు ఎలాంటి సందేశాలను ఇచ్చారు అనే అంశాలను ప్రచారం చేస్తూ నేటి తరం భగత్ సింగ్ నుండి ఎలా స్ఫూర్తి పొందాలో చెప్పుతున్నారని కావున అందరూ పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ నెల 26న హిమాయత్ నగర్లో,27 న కుత్బుల్లాపూర్ లో సభలు ఉంటాయని అన్నారు.జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించకుండా క్షమాభిక్ష కోరిన వారిని బీజేపీ ఆర్ ఎస్ ఎస్ గొప్ప దేశ భక్తులుగా ప్రచారం చేస్తూ బలహీన మనస్తత్వాన్ని యువకుల్లో నూరిపోస్తున్న సందర్భంలో క్షమాభిక్ష అడిగితే ప్రాణాలు నిలుస్తాయని తెలిసినప్పటికీ దేశ స్వాతంత్రం కోసం,మాతృభూమి కంటే తన ప్రాణాలు ఎక్కువ కావని చెప్పిన అసలు సిసలు విప్లవకారుడు భగత్ సింగ్ అని ఇలాంటి వారి చరిత్ర ప్రజలకు తెలిస్తే విప్లవొకరులుగా మారి దేశాన్ని సమసమాజం వైపు తీసుకెళ్ళుతారని దాని వల్ల పెట్టుబడిదారి వర్గాలకు అన్యాయం జరుగుతుందనె భయంతో భగత్ సింగ్ చరిత్రను తొక్కిపడుతున్నారని అలాంటి వారి చరిత్ర చెప్పడానికి వస్తున్న జగ్మోహన్ సింగ్ పర్యటనను విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ స భ్యులు బాలానర్సింహ, సిపిఐ రాష్ట్రసమితిసభ్యులుఉమామహేష్,అనిల్కుమర్,ఏసురత్నం,యువజనసంఘంరాష్ట్రనాయకులుశ్రీమాన్,వెంకటేష్,శ్రీనివాస్,రాజ్ కూమర్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళన్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సదర్ సమ్మేళన్ వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ సదర్ పండుగ అంటే హైదరాబాద్ గా పేరుగాంచిన వేడుక. కానీ ఇప్పుడు షాద్ నగర్ లో నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే నాయిని ప్రత్యేకంగా అభినందించారు.అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ సోదరాసోదరిమనులు పార్టీలకు అతీతంగా గెలిపించారాని సదర్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా కూడా యాదవులకు సమూచితస్థానం కల్పించడం జరిగిందని,అతి పిన్న వయసులో అనిల్ కుమార్ యాదవ్ ని రాజ్యసభకు(పెద్దల సభ )పంపిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహించిన సదర్ పండుగలో మొదటి సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాల్గొన్నారని, మరుసటిరోజే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదర్ సమ్మేళన్ వేడుకను రాష్ట్ర పండుగగా ప్రకటించి జీవో విడుదల చేయడం పట్ల రంగారెడ్డి జిల్లా యాదవ సోదరుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్బిఎచ్ కాలనీ లో చెత్త ఎప్పటి కప్పుడు డంపింగ్ చేయాలి..

## కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
ఆదివారం రోజు కొత్తపేట డివిజన్ ఎస్బిహెచ్ కాలనీ, మోహన్ నగర్ చౌరస్తాలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఎస్బిఎచ్ కాలనీలో చెత్త కుప్పల సమస్యలు ఎక్కువగా వున్నాయని కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉంటుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. వెంటనే సంబంధిత సానిటైజేషన్ సూపర్వైజర్,రాంకీ సూపర్వైజర్లను పిలిపించి కాలనీలో చెత్తను డంపింగ్ పాయింట్ ని అన్ని ఎప్పటికీ అప్పుడు శుభ్రం చేయాలని కోరారు.కాలనీ పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలి అన్నారు.అలాగే విది రోడ్డు సమస్యలు,విది దీపాల సమస్యలు, విది కుక్కలు ట్రాఫిక్ వంటి సమస్యలు వున్నాయని కార్పొరేటర్ పవన్ కుమార్ కు వివరించడంతో సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకునేలా చూస్తామని కాలనీ వాసులకు తెలియజేశారు.ఈ పర్యటనలో కాలనీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,బిఎన్ఆర్ రావు, శ్రీనివాస్,అరవింద్, నాయకులు వెంకట్ రెడ్డి,సత్యనారాయణ, మోనూ,తదితరులు పాల్గొన్నారు.


# ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్లో మేకెత్లాన్ 2024 రోబోటిక్స్ యువ ఆవిష్కరణ..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సాంకేతిక జీవిత నైపుణ్యాలను పెంపొందించే రేసర్ రోబో అతివేగంతో లైన్ ఫాలోవర్ అబ్స్ట్రకిల్ అవాయిడర్ వంటి అధునాతన రోబోటిక్స్ సవ్వాలను కలిగి ఉంది. 1500 మంది విద్యార్థులు రోబోటిక్స్ స్టైనబుల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులతో తమ నైపుణ్యాలను ఆవిష్కరణ ప్రదర్శించారు. హైదరాబాద్ ఎడిషన్ ఎకో ఇన్నోవా సైన్స్ ఎక్సిబిషన్ బ్రెయిన్ యాక్ బాటిల్ క్విజ్ వంటి పోటీలను కలిగి ఉన్న స్టేమ్ ప్రాజెక్ట్ ఇలా పైన దృష్టి సారించి 2024 యూత్ కౌన్సిల్ కామన్ వెల్త్ స్టూడెంట్ అసోసియేషన్ గ్లోబల్ ఏ అండర్ బాడీ కామన్వెల్త్ ఫర్ ఈబుల్ డెవలప్మెంట్ సహకారంతో నిర్వహించిన ప్రముఖ స్టీమ్ వెస్ట్ మిగతే లాస్ 2024 హైదరాబాద్ ఎడిషన్ యువ ప్రతిభ స్ఫూర్తి దాయక ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. 1500 మంది విద్యార్థులు పాల్గొని సైన్స్ రోబోటిక్ ఛాలెంజ్ వంటి పోటీలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్ ప్రతినిధి ఆర్ కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లోని బాచుపల్లి




క్యాంపస్ ప్రిన్సిపల్ తబస్సుమ్ జైదీ యువ ప్రతిభలను ప్రశంసించారు హైదరాబాద్ 2024 ఎడిషన్ మా విద్యార్థులు అద్భుతమైన సృజనాత్మకత విభద్దతను హైలైట్ చేసిందని తెలిపారు వాస్తవ ప్రపంచ సవాలను స్టెమ్ విద్య ఎలా పరిష్కరించగలదు నొక్కి చెప్పిందని ఇక్కడ ప్రదర్శించబడిన అసాధారణమైన ప్రాజెక్టులు స్టెమ్ సూత్రాల గూర్చి దృఢమైన అవగాహన కాకుండా ప్రపంచ సమస్యలను పరిష్కరించాలని సామర్థ్యాన్ని కూడా ప్రతిబింబించారు. అలాగే మిగతా మెకాత్లాన్ వంటి స్టెమ్ ఫెస్ట్ లు సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఉత్సాహకతను రేకెత్తిస్తాయని తెలిపారు. జిమ్మీ అహుజా మాట్లాడుతూ కే 12 టెక్నో సర్వీసెస్ లో స్టెమ్ హెడ్ విద్యార్థుల విజయాల గురించి వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో మార్పులు చేసేవారుగా వారిని శక్తివంతం చేశారు. ఆర్కిడ్ ది ఇంటర్నేషనల్ స్కూల్ హెడ్ శ్లోక్ శ్రీవాస్తవా మాట్లాడుతూ మెకాత్లన్ ను 2024 ప్రదర్శించబడిన ప్రాజెక్టులు పర్యావరణ స్పృహ సాంకేతిక నైపుణ్యాల యొక్క అద్భుతమైన స్థాయిలను వెల్లడిస్తాయి అనంతరం ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ జోనల్ హెడ్ రవి నాయక్ మాట్లాడుతూ మేకత్లాన్ 2024 స్టెమ్ ఫెస్ట్ విద్యార్థులకు తమ చదువుకు మించిన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. విద్యార్థుల వినూత్న పరిష్కారాలను గమనించిన తర్వాత అనేక పరిశ్రమల సంఘాలకు వారు భవిష్యత్తులో సహకారం అందిస్తారని నేను గట్టిగా నమ్ముతున్నానని తెలిపారు. వివిధ విభాగాల్లో హైదరాబాద్ ఎడిషన్ నుంచి విజేతలు 23 ,24 తేదీలలో జరగనున్న గ్రాండ్ ఫినాలేలు తమ స్థానాలు కైవసం చేసుకున్నారని తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ కురుమూర్తి జాతర మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..





ప్రజావినికిడి,(మహబూబ్ నగర్): శ్రీశ్రీశ్రీ కురుమూర్తి జాతర మహోత్సవం సందర్భంగా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డితో పాటు యువ నాయకులు ఏపి మిథున్ రెడ్డి మరియు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజా నరసింహ,చిన్న రెడ్డి, సీత దయాకర్, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,సరితా తిరుపతయ్య పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పేలుడు ఘటన వెనుక పలు అనుమానాలు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల స్పైసీ కిచెన్ రెస్టారెంట్‌లో ఇవాళ(ఆదివారం) ఉదయం పేలుడు సంభవించింది. ఈ ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలికి క్లూస్ టీమ్, డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలు చేరుకున్నాయి. పేలుడు ఘటనపై క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తున్నారు. పేలుడు ఎలా సంభవించిందనే అంశాలపై అగ్నిమాపక శాఖ ఆరా తీసింది. మరోవైపు పేలుడు జరిగిన ప్రాంతానికి బాంబ్ స్క్వాడ్ చేరుకుంది. పేలుడు ఘటనలో అరు ఇళ్లు పూర్తిగా ధ్వంసం..ఒక మహిళకు గాయాలు అయినట్లు గుర్తించారు. పేలుడు ఎలా సంభవించిందో ఇంకా స్పష్టత రాలేదు. పేలుడు ఘటనపై పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. పేలుడు ఎలా సంభవించిందో కూడా తమకు తెలియదని హోటల్ సిబ్బంది అంటున్నారు. హోటల్ మేనేజర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

### గ్యాస్ లీకేజి వల్ల ప్రమాదం : వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్

గ్యాస్ లీకేజి వల్ల ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చామని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. ఫైర్ , క్లూస్ టీం బృందాలతో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. హైడ్రా బృందం కూడా ఘటనపై దర్యాప్తు చేస్తోందని అన్నారు. ప్రమాద ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. హోటల్‌కు సంబంధించిన ఫైర్ సేఫ్టీ అంశాలను పరిశీలిస్తున్నామని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ వెల్లడించారు.





### పేలుడు ఏలా జరిగిందంటే...

హైదరాబాద్‌లో ఇవాళ(ఆదివారం) ఉదయం భారీ పేలుడు అలజడి సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు వన్‌లో ఈ పేలుడు సంభవించింది. తెలంగాణ స్పైసీ కిచెన్ రెస్టారెంట్‌లో ఈ ప్రమాదం జరిగింది. పేలుడు ధాటికి సమీప బస్తీలోని రాళ్లు ఎగిరిపడ్డాయి. దీంతో బస్తీలోని ఇళ్లలో వంటసామాగ్రి చెల్లాచెదురయ్యాయి. ఈ ఘటనలో ఓ బాలికకు గాయాలైనట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ పేలినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
బాంబు కన్నా ఎక్కువ శబ్దంతో పేలుడు: ప్రత్యక్ష సాక్షి
తెలంగాణ స్పైసీ కిచెన్ రెస్టారెంట్ ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షి ఏబీఎన్‌తో మాట్లాడారు. తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో భారీ శబ్దంతో పేలుడు సంభవించిందని అన్నారు. పేలుడు దాటికి భయాందోళనలకు లోనయ్యామని చెప్పారు. పేలుడు తర్వాత మంటలు దట్టంగా వ్యాపించాయన్నారు. నిద్రలో ఉన్న హోటల్ సిబ్బంది మేల్కొలిపి మంటలను అదుపు చేశామని అన్నారు. బాంబు కన్నా ఎక్కువ శబ్దంతో పేలుడు జరిగిందని తెలిపారు. పేలుడు దాటికి ప్రహరీ గోడ ధ్వంసం అయిందన్నారు. గోడకు సంబంధించిన ఇటుకలు కింద ఉన్న బస్తీ వాసుల ఇళ్లపై పడ్డాయని.. అందులో ఒక మహిళ తలకు తీవ్ర గాయం అయిందని తెలిపారు. ఉదయాన్నే ప్రమాదం చోటుచేసుకోవడంతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొంది. ఒక్కసారిగా పొగలు అలుముకున్నాయి. దీంతో స్థానికులు ఏం జరుగుతోందో అర్థంకాక బిక్కుబిక్కుమంటూ ఆందోళన చెందారు. మరికొంతమంది భయంతో పరుగులు తీశారు. వెంటనే స్థానికులు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించగా.. హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ పేలుడు ధాటికి రెస్టారెంట్‌లోని అన్ని వస్తువులు చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు నిర్ధారించారు.

# సర్వేపై ఆందోళన వద్దు



హుస్నాబాద్: ప్రజావినికిడి:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అ వసరం లేదని రవాణా, బిసి సంక్షేమ శాఖ మం త్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్‌లో ఎన్యూమరేటర్లతో కలిసి ఆదివారం నిర్వహించిన సర్వేలోపాల్గొని వివరాలు సేకరించి నమోదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ..కుటుంబ సమగ్ర సర్వేపై అనుమానాలు అవసరం లేదని.. సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దేశంలోనే చారిత్రాత్మక ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతుందని.. దేశానికే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రజలంతా ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా ఎన్యూమరేటర్లకు స్వచ్ఛందంగా సమాచారాన్ని అందివ్వాలని కోరారు. సర్వేలో భాగంగా శనివారం రాష్ట్ర గవర్నర్ కూడా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారని గుర్తుచేశారు.సుమారు 85 వేల మంది సిబ్బందితో 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల బలం తెలిస్తే అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక చేయడానికి ప్రభుత్వానికి దోహదపడుతుందని.. ఎవరికెంత. వారికంత ఆలోచనతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కుల సంఘాల నాయకులు సమాచార సేకరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మనిషికి ఏదైనా ఇబ్బంది వస్తే బాడీ ఎక్స్‌రే చేసిన మాదిరిగా కులగణన సర్వే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని అన్నారు. జీవో నెంబర్ 18 ద్వారా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా సర్వే చేయడానికి ఇంటింటికీ వస్తున్నారని, ప్రజలు వారికి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యమై ప్రజలు వివరాలు అందించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్‌డిఓ రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో అయ్యేనా?

ప్రజావినికిడి,(హైదరాబాద్):
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కా వొస్తున్నా మంత్రివర్గ విస్తరణకు మాత్రం ఇప్పటిదాకా మోక్షం లభించలేదు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 14 నుంచి ప్రభు త్వం విజయోత్సవాలకు సన్నద్ధం అవుతోంది. వచ్చే నెల డిసెంబర్ 9 వరకు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. కనీసం ఆలోగా అయినా మంత్రివర్గ విస్తరణ ఉం టుందా? అని మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభించని జిల్లాలు, మంత్రిపదవి ఆశిస్తున్న ఆశావాహులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చినప్పటి నంచి మంత్రివర్గ విస్తరణ రేపు, మాపు అంటూ ప్రభుత్వ పెద్దలు, పార్టీ కీలక నేతలు అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే. కానీ అధిష్ఠానం మాత్రం ప్రతీసారి ఏదో ఒక వంకతో ఎప్పటికప్పుడు వాయిదా వేయడంతో ఆశావాహులు నిరాశలో కూరుకుపోయారు. మొదట్లో పార్లమెంట్ ఎన్నికల తర్వాత అని, ఆ తర్వాత రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ ఎన్నికల ముగిసాక అని అధిష్ఠానం ఊరిస్తూ వచ్చింది. కానీఆ ఎన్నికలు కూడా ముగిశాక పీసీసీకి కొత్త అధినేత, మంత్రివర్గ విస్తరణ రెండూ ఒకేసారి ఉండే అవకాశం ఉందని అధిష్ఠానం సంకేతాలు ఇచ్చింది. చివరకు పీసీసీకి కొత్త అధ్యక్షునిగా మహేశ్‌కుమార్‌గౌడ్ నియామకమై (6సెప్టెంబరు) రెండు నెలలు దాటినా మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నుంచి ఉలుకు- పలుకు లేదు. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇటీవల ఢిల్లీలో అధిష్ఠానపెద్దలను కలిసిన త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని మీడియాకు వెల్లడించారు. కానీ ఆ దిశగా అధిష్ఠానం నుంచి ఎలాంటి కదలికలు లేవు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కులగణన కార్యక్రమంపై మేధావివర్గాలతో చర్చించడానికి ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఆ సందర్భంగా అయినా మంత్రివర్గ విస్తరణపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చి వెళ్తారేమో అని ఆశావాహులు అంచనా వేసారు. కానీ వారి ఆశలను వమ్ము చేస్తూ రాహుల్‌గాంధీ తన పర్యటనలో అసలు ఆ ఊసే ఎత్తలేదని ఆ పార్టీ వర్గాల సమాచారం.
ఈ అంశాన్ని మంత్రిపదవి ఆశిస్తున్న నేతలు రాష్ట్ర పార్టీ పెద్దలను ఆరా తీయగా, మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు, వయనాడ్ ఉప ఎన్నికలలో ప్రియాంక గాంధీ బరిలో నిలువడంతో పార్టీ పెద్దలు బిజీగా ఉండటంతో వారు తెలంగాణ మంత్రివర్గ విస్తరణపైదృష్టిసారించలేకపోతున్నారని,



ఆ ఎన్నికలు ముగిసిన తర్వాత మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఉంటుందని చెప్పినట్టు సమాచారం. ఇలా ఎప్పటికప్పుడు మంత్రివర్గ విస్తరణకు ఏదో ఒక వంకతో అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా దాటవేస్తుందని మంత్రిపదవి ఆశిస్తున్న నాయకుడు ఒకరు వాపోయారు. అయితే మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు, వయనాడ్ ఉప ఎన్నికల ఫలితాలు ఈ నెల 23న వెలువడనున్నాయి. కనీసం ఆ తర్వాత అయినా మంత్రివర్గ విస్తరణ ఉంటుందేమోనని ఆశావాహులు గంపెడాశతో ఉండగా, మరికొందరు మళ్లీ అప్పుడేం సాకు చెబుతారేమో అనిపెదవి విరుస్తున్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించే వేడుకలు డిసెంబర్ 9 దాకా కొనసాగనుండటంతో ఆలోగా అయినా మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని మరి కొందరు అంచనా వేస్తున్నారు.
రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో కలిపి 18 మందికి అవకాశం ఉండగా ప్రస్తుతం 12 మంది మాత్రమే ఉండటంతో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుత మంత్రివర్గంలో నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. ఏడాది కిందట ప్రభుత్వం ఏర్పడినప్పుడు హైదరాబాద్ నగరం నుంచి కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేదు. అయితే ఆ తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించగా, ఇదే ఎన్నికల సందర్భంగా భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే,
తనకు మంత్రిపదవి ఇస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలు సందర్భాలలో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే రాజగోపాల్‌రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో కొనసాగుతుండటంతో రాజగోపాల్‌రెడ్డికి అవకాశాలు తక్కువేనని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాగా ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవులలో సీఎం తన మాట నిలబెట్టుకొని వాకిటి శ్రీహరికి అవకాశం కల్పించే పక్షంలో మిగతా ఐదు మంత్రి పదవుల రేసులో మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి ఉన్నారు. అలాగే మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిధ్యం లేకపోవడంతో హైదరాబాద్ కోటాలో అవకాశం కల్పించే అవకాశం లేకపోలేదన్న ప్రచారం కూడా ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

